అతను ఆశ వదిలేసుకున్నాడు. కాని, అంత లోనే అతను వదులుకున్న ఆశ మళ్ళీ వెనక్కి వచ్చింది.

అతనికి ముత్యాలి ఏడుపు వినబడింది.

"నా జావనినాక్కాకుండ సేసీబోనారో; నా జావని నా కొడుకులు సంపీబోనారో! నావోడు నాకు తాలి కట్టకండానే నా తాలి తెంపీబోనారో! నాకు పెల్లి కాకండానే నన్ను ముండన్సేసి బోనారో ! ఆ గల్లీ పులిగోణ్ని పులెత్తుకుపోనూ! ఆడి ముగ్గురి ముండ్లకి ఒక్కసుట్టే బొట్టు సెరిగిపోనూ! నా ఉసురు ఆళ్ళకి తగిలిపోనూ! నా వోడు కొట్టిన దెబ్బలకి ఆడియ్యాళ నెత్తురు కక్కుకు సచ్చిపోవాలమ్మో! ఆడింటికాణ్నిచ్చి ఆడి పీనుగియ్యాళ నెగిసిపోయి పోవాల్లల్లో! ఆడియ్యాళ్ళ పిడికిడు బుగ్గయిపోవాలమ్మో!

అని శోకాలుతీస్తూ శాపనార్థాలు పెడుతోంది ముత్యాలు.

ఆ శోకాలూ శాపనార్థాలూ రాను రాను సింహాచలం గదివైపే వచ్చేయి. సింహాచలం లేచి నిలబడీ నిలబడగానే అవి ఆ గదిలోకే వచ్చేయి,

ముందు ముత్యాలొచ్చింది. ఆమె రిక్షా జోగులి ఎడమచెయ్యి పట్టుకోగా ఆమెతో పాటే ఆమె వెనకనే రిక్షా జోగులొచ్చాడు. ఆ వెనకని నరసమ్మొచ్చింది. ఆరిన జుట్టుని రెండు చేతులతోనూ ముడివేసుకొంటూ. 'ఏటయిందర్రా ఏటయిందర్రా?' అని కేకలు వేసుకొంటూను.

రిక్షాజోగులు తొడుక్కున్న చొక్కా ముందు భాగాన్నా వెనక భాగాన్నాకూడా అక్కడక్కడ చిరిగింది. చొక్కామీద ఆరిన నెత్తురే కాకుండా సైకిల్ చెయిన్ తాలూకు ఆనవాళ్లుకూడా కనిపిస్తున్నాయి.

గదిలోకి వస్తూనే ముత్యాలు రిక్షా జోగుల్ని.

"కూర్చోరబావ! కూకుదోర నాదేవుడ! నానుండగ నీకు బియ్యంనేదుర! నాన్నిన్ను బతికిచ్చుకుంటాన్ర! సొక్కా ఇప్పెయ్యరా నా సేతికిలా ఇయ్యర!"

అంటూ అతణ్ని మంచంమీద కూర్చోబెట్టి అతడి చొక్కా విప్పడానికి అతనికి సహాయం చేస్తూండగా,

"ఏటయిందర్రా! సెప్పరేటర్రా?"

అంటూ నరసమ్మ కేకలు వేస్తూనే ఉంది.

రిక్షా జోగులుకి చొక్కా పూర్తిగా తీసేసరికి అతని గుండెలమీదనించి సైకిలు చెయిను దెబ్బకి నెత్తురు కారే పాముల్లాగ చెయిను దెబ్బలు నెత్తురు చిమ్ముతూ కనిపించేయి. ముత్యాలు వంగొని రిక్షా జోగులి


✦ యువతీ యువకుల హృదయాలలో మెరిసే ఇంద్రధనస్సులు మీ అభిమాన సంస్థ వాహినీ కురిపిస్తున్న పన్నీటి జల్లులు.
✦ సంక్రాంతి పండుగ సందర్భంగా అఖిలాంధ్ర పాఠకలోకానికి శుభాకాంక్షలు తెలుపుతూ మేటి చిత్రకారుడు శ్రీ బాపు నాలుగురంగుల ముఖచిత్రాలతో వెలువడుతున్న మా నూతన ప్రచురణలు

వాహినీ ప్రచురణ

**గోవిందరాజు సీతాదేవి**
ఓ సుమిత్ర కథ ...... 5.00
అపర్ణ ...... 7.00
ఇది జీవితం ...... 7.00
రాజీ ...... 5.00
బ్రతుకు తెరువు ...... 6.00
కొత్తబంధం ...... 6.00
ఒంటి స్తంభం మేడలో ఒకటొన్నరగది ...... 10.00

**కోడూరి పద్మిని**
అమృతకలశంలో ఆరని జ్వాల ... 8.00

**దోనేపూడి రాజారావు**
మబ్బు నీడలు ...... 6.00
కొత్త డైరీ ...... 8.00

**ఆర్. మాధవీలత**
డాక్టర్ మాధవి ... 12.00

**నెల్లూరి వేదవతీదేవి**
పరువు-ప్రతిష్ఠ ... 6.00

**తేజోవతి**
మృత్యోర్మా అమృతంగమయ .. 8.00
(ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందినది)

**సి. కనకాంబర రాజు**
చింటూ తెచ్చిన తంటా .. 4.00

**సూరపనేని సూర్యప్రకాశరావు**
బ్రతుకు బాధలు ...... 6.00
విజ్ఞాన కథలు ...... 9.25
(5 భాగములు)

**ఎ. జి. హేమలత**
కళ్యాణ వేదిక ...... 6.00

**కోడూరి పద్మిని**
విరియని వెన్నెలలో వినిపించని రాగాలు ... 11.00


**కోడూరి లీలావతీ దేవి**
ఆశాకిరణం (సాహిత్య అకాడెమీ బహుమతి పొందినది) 5.00
కుంకుమరేఖ (సాహిత్య అకాడెమీ బహుమతి పొందినది) 4.00

**దేవరకొండ చిన్నికృష్ణశర్మ**
మనమతములు-ప్రవక్తలు ... 16.00

**చొక్కాపు వెంకటరమణ**
అల్లరి సూర్యం ... 5.00

**ఎస్. వివేకానంద**
కళ కోసం ... 8.00
సామాన్యుడి స్వర్గం ... 10.00.

మొదటి 8 పుస్తకములు ఆర్డర్ ఇచ్చిన వారికి 10% కమీషన్ ఇవ్వబడును.
పూర్తి సెట్ ఆర్డర్ ఇచ్చువారికి రు. 146/- లకే లభించును. వి.పి. పద్ధతి లేదు.
. వివరములకు.
వాహినీ పబ్లిషింగ్ హౌస్. మ్యూజియం రోడ్. విజయవాడ. ఫోన్. 73686.



కృష్ణార్పణం

ఫొటో : వి. బి. ఎస్. గాంధి, కొవ్వూరు

వీపు చూసింది. వీపు మీద కూడా అలాగే నెత్తుటి చారలున్నాయి.

"ఒస్, ఒల్లకోయే! ఈపాటి దెబ్బల కేటే! బయ్యంనేదే!"

అని రిక్షా జోగులు చెప్తున్నా వినక ఆ దెబ్బలూ నెత్తురూ చూసేసరికి ముత్యాలు గుండెలు బాదీసుకొని,

"ఓలమ్మో! ఓర్నాదేవుడో!" అంటూ ఇంకా ఎక్కువ రాగాలు తీయసాగింది. రిక్షా జోగులుకి తగిలిన దెబ్బలు అంత మోపెనవి కావని ఆమెకి తెలిసినప్పటికే నెత్తుటి గాయాలని చూసేసరికి ఆమెకి చిన్నగా భయంవేసి ఏడుపొచ్చింది. అంతకంటే కూడా– రిక్షా జోగుల్ని తను బావగా భావిస్తున్నాననీ, తను అతణ్ని పెళ్ళాడబోతున్నాననీ, తన బావ అంతటి ధైర్యవంతుడనీ, మొదటిసారిగా నలుగురిమధ్యా ఆ పరిస్థితిలో వబ్లిగ్గా చెప్పి తనవాడికి కష్టం వచ్చినప్పుడు తను బాహాటంగా బహిరంగంగా ఏడవగలగడం ఆమెకి ఎంతో తృప్తినిచ్చింది. ఆమె అందుకు ఇంకా ఎక్కువగా ఏడుస్తూ తన పైట తీసేసి బావ వీపూ గుండెలూ ఒత్తుతూ వుంటే–

ఏం జరిగిందో తెలుసుకోవాలని తహతహలాడిపోతోన్న నరసమ్మ ఏం జరిగిందో తెలియకపోడంతో ఇంకా ఎక్కువ తహతహలాడిపోయి, చికాకుపడిపోయి, ముత్యాల్ని ఉద్దేశించి,

"ఏటయిందేటని ఎన్నిసుట్లు అడగినా సెప్పవేటే నంజా!" అని గావుకేక వేసింది.

ఆ కేకల మాటలకి ఆ ఆఖరి తిట్టుకి రిక్షా జోగులు ఎర్రగా మండుతూ మంచం మీంచి లేచేడు కాని, ముత్యాలు అతణ్ని "నువ్వొల్లకో! అలా కూకుడో! ఆడదుండగా ఆడదాని ఊసు నీకెందుకు?" అని చేత్తో అతణ్ని మంచం మీదికి తోసేసి, రిక్షాజోగులు– తన బావ– ఆనాడు సైకిలు భీముడుగా మారిన సంతోషాన్నీ పెను ధైర్యాన్నీ అతన్తో తను కూడా పంచుకు తీసుకొని నరసమ్మవైపు గాలికి మంట తిరిగినట్టు తిరిగి అవసరమైతే ఊరంతటికీ 'అగ్గెట్టీగలనన్న' ధీమాతో మాట్లాడింది.

"నువ్వు పెద్ద ఓనరమ్మవీ బావుకోరమ్మవీ అయితే అగుడువుగాని మాటలు మాత్తరం తిన్నగా రానీ నరసమ్మోవ్! నంజా నంజా అంటన్నావు! ఈ ముండల మేళ్ళ నంజ కాన్దెవరై? మాం గతిలేని నంజిలవై తే గతుండీ నువ్వు నంజివి! తెలిసిందా? అయితే మాం దగుల్బాజీ నా కొడుకుల ఒళ్లోపడి మా కరవు కారిపోయి ఆళ్ల మమ్మల్నిందంట ఒగ్గీసిపోతె విది మాకు బందికానా అయిపోయి మాం నంజిలంవయిపోనాం! నువ్వు నీకన్ని జరుగుబళ్ళా జరిగినా కొవ్వెక్కి నంజివవడవేం గాదు, మమ్మల్ని గంటగంటకీ గాడిద నాకొడుకులందరికీ అమ్ముకొని ఆ డబ్బు మా డబ్బు గుంజుకోని మాంవుం జబ్బుల్తో సస్తావుంటే, సుయ్యిలు గొయ్యిలు ఎతుకతావుంటే మా మానంవమ్ముకున్న డబ్బుమీన నువ్వు జెబ్బలు గిబ్బలు తొళ్ళగిళ్ళేగాదు– జెర్నావు పొదుగునాగ్గ పొదుకూడ పెంచుకోని– పబిలీగ్గ నంజివయి పబిలీగ్గ నంజిల కంపిని నడిపిస్తన్నావు! తెలిసిందోలె నరసమ్మ నంజ! ముత్తాల్నంజి సెప్పే మాట లినబడతన్నాయా? మరింక, ఏటయిందేటయిందని నీనోరు అరస్తందేగాని ఏటయిందేటో సూడ్డానికి కళ్ళు గుడ్డయిపోనాయేటి నీకు? దెబ్బలెందుకు తగిల్నాయిరా, వెలా తగిల్నాయిరా అని అడగవేటి– అన్ని దెబ్బలు కళ్ళనోళ్ళెళ్ళకల్లా కనిపిస్తా ఉంటే! కనిపిచ్చినా నీకా ఊసు అక్కర్నేదా? రిచ్చా నా కొడుకు నెత్తురు కక్కుకు సస్తే నాకేటి బోయింది నా నంజిల కంపినీకి మట్టుకు నాబాలు తక్కూడదు, బేరాలు పోకూడదు ఒవులెలా సచ్చినా నా కంపినీ మట్టుకు గుళ్ళో నిత్తె దీపం వెలిగినట్టు ఎలుగుతానే ఉండాలంటావా? సెప్పు! మాటాడవేం? గుళ్ళో దీపాని కైతే– ఆవు నెత్తుటిపాలైతే పాలు ఎన్నైతే అది నెయ్యిసేసి దేవుడికి దీపంవెడతారు. దేవుడికాడి దీపంకూడా నెత్తుటి దీపవేం! మరింక నీ కంపినీ నిత్తెంవలా ఎలగాలంటే మానెత్తురోస్తేనే అదెలగాల! నువ్వు నీ దీపం అలాగ్గె మా నెత్తుటితోనె ఎలిగిచ్చుకుంటన్నావు! ఇంటన్నావోలె నరసమ్మ! నంజా నంజా కల్సి గుట్టూ మట్టూ సెప్పేసుకుంటె బట్టిప్పేసుకున్నట్టయిపోద్ది! అప్పుడు ఒవులు నెత్తురమ్ముకొని నెత్తురు సాలక సస్తన్నారో, ఆ నెత్తురంతా ఒవుళ్తాగి బలుస్తన్నారో సీకట్లు దీపంవేంసి సూపిచ్చేసినట్టు సూపిచ్చేస్తే నలుగురికీ నిజంవేటో తెలిసిపోద్దిగద! ఏటంటావు? మాటాడవేం?"

అని ఆగింది ముత్యాలు.


(సశేషం)

# సీతా కల్యాణం


దేవరకొండ మురళి

గేటు దగర నిలబడివున్న పరబ్రహ్మ శాస్త్రి వీధి చివర మలుపు తిరిగి వస్తున్న రిక్షాలనిచూసి గబగబా లోపలకి వచ్చాడు. వంటగదిలో ఉన్న భార్యని "వాళ్ళు వస్తున్నారు"అని హెచ్చరించి మళ్ళీ బైటికి పరిగెత్తాడు. అప్పటికి రెండు రిక్షాలు వచ్చి ఇంటిముందు ఆగాయి. ఒక రిక్షాలోంచి ఎనిమిదేళ్ళ పిల్ల చలాకీగా క్రిందకి దూకింది. తరువాత ఒక యువకుడుదిగాడు. రెండో రిక్షాలోంచి ఒక గళ్ళ పట్టుచీర, ఓ గ్లాస్కో పంచె దిగారు. పరబ్రహ్మశాస్త్రి వాళ్ళకి నమస్కారం చేసి "మీకోసమే ఎదురు చూస్తున్నాము" అన్నాడు. యువకుడు జేబులో చెయ్యి పెట్టటం గమనించి పరబ్రహ్మశాస్త్రి నేనిస్తాను" అంటూ డబ్బులుతీసి రిక్షావాళ్ళకి ఇచ్చాడు-అందరూ లోపలికి వెళ్ళారు.

ఆ గదిలో, ఇంట్లో వున్న రెండు పాత కుర్చీలుకాక, ఎదురింట్లో అడిగి తెచ్చినవి మరో రెండు ఫోల్డింగ్ కుర్చీలు వేసి వున్నాయి. గది శుభ్రంగాఉంది. సామాన్లు అన్నీ ఉండవలసిన చోట వున్నాయి.




చెట్లు చేమలకి, దేవుళ్ళకి, రాళ్ళకి, జంతువులకి విలాసార్థం పెళ్ళిళ్ళు చేసేవారు వున్నారు మన కంట్రీలో. కాని పెళ్ళికాని ఆడపిల్లలు పెళ్ళిళ్ళవకుండానే మోడువారిపోతున్నారు ఇదే విచిత్రం!




తల్లిదండ్రులది, పెళ్ళి అయిన రోజుల్లో పరబ్రహ్మశాస్త్రి దంపతులు తీయించుకున్నది. కూతురు సీత నాలుగేళ్ళ వయసులో చెక్క గుర్రం మీద కూర్చుని వుండగా తీసినది వున్నాయి.

వచ్చినవాళ్ళు నాలుగు కుర్చీలలోను కూర్చుని వున్నారు. పరబ్రహ్మశాస్త్రి కూర్చోటానికి లేక నిలబడే వున్నాడు. అది చూసి గళ్ళచీర కూతురుని "నువ్విలావచ్చి నాదగ్గర కూర్చోవే" అంది. ఆ పిల్ల తల అడ్డంగా తిప్పింది. పరబ్రహ్మశాస్త్రి "ఫర్వాలేదు పిల్లలు- కూర్చోనివ్వండి" అన్నాడు.

కుశల ప్రశ్నలు, కాఫీ, టిఫిన్లు పూర్తయ్యాయి. పరబ్రహ్మశాస్త్రి భార్య, కుంకంపువ్వు రంగు పట్టుచీరలో చందనపు బొమ్మలా మెరిసిపోతున్న కూతురు సీతని వెంటపెట్టుకుని వచ్చింది. ఆ యింట్లో వున్నది ఒకే పట్టుచీర. పరబ్రహ్మశాస్త్రికి గుర్తుంది. తమ వివాహం రోజున కూడా భార్య అదే చీర కట్టుకుంది. ఆమె జాగ్రత్త మనిషి. పట్టుచీరని ఇరవై సంవత్సరాలు చిరగకుండా వుంచటం ఆమెకి కష్టంకాదు. వాళ్ళిద్దరు వచ్చి ఆ గదిలో వేసివున్న చాప మీద కూచున్నారు. చాపకి అక్కడక్కడా ఎలుకలు కొట్టివేసిన కన్నాలున్నాయి.

అంతవరకు గోడలు, తలుపులుచూస్తున్న "పెళ్ళిచూపుల" కొడుకులో చలనం కలిగింది. సీత కొంచెం తల ఎత్తింది. అతను నెర్వస్‌గా గోళ్లు కొరుక్కోబోయి, మానేసి కుడిచేత్తో క్రాపు సవరించుకుని, మరో చేతిలోవున్న తాటాకు విసనకర్రతో విసురుకున్నాడు. గళ్ళచీర, గ్లాస్కో పంచె ముఖాలు చూసుకున్నారు.

"ఏమైనా అడగండి అన్నాడు పరబ్రహ్మశాస్త్రి వినయంగా.

"అవసరంలేదు" అన్నది గళ్ళచీర. వాళ్ళ ముఖాల్లో సంతృప్తి నిండివుంది.

ఆ వూళ్ళో సెంటరని పిలువబడే మెయిన్ బజారు అనేక వ్యాపార సంస్థలతో షోరూమ్సతో, కాఫీ హోటళ్ళతో కిలకిలలాడుతూ నిత్యం జనంతో క్రిక్కిరిసి వుంటుంది. ఆ రోడ్డులోని రాధా సిల్క్ పాలెస్ బట్టల వ్యాపారంలో అనేక సంవత్సరాలుగా పేరు పొందింది. మూడంతస్తుల విశాలమైన భవనంలో ఉన్న ఆ బట్టల షాపులో ఆడవాళ్ళకి, పట్టుచీరలకి, రెడిమేడ్ దుస్తులకి, మగవాళ్ళకి వేరువేరు విభాగాలున్నాయి. మూడంతస్తులూ ఎక్కి పైకి వెడితే పైన ఒంటికొమ్ములా ఒక గది. ఆఫీసుగది. దాదాపు ఇరవై సంవత్సరాలనుంచి పనిచేస్తున్న పరబ్రహ్మశాస్త్రి ఉదయం ఎనిమిది గంటలనుండి రాత్రి ఎనిమిది గంటలవరకు ఆ గదిలో శ్రీ అని పసుపుతో రాసివున్న లావుపాటి బైండు పుస్తకాలలో మునిగి తేలుతూవుంటాడు. అప్పుడప్పుడు రాధా సిల్క్ పాలెస్ అని వున్న రేకు తగిలించివున్న సైకిలుమీద, మండుటెండలో సైతం చెవులకు గుడ్డచుట్టుకుని వూళ్ళో తిరుగుతూ వుంటాడు.

* * *

"శాస్త్రీ! పన్నెండింటికి బ్యాంకికి వెళ్ళి పెండింగ్‌వున్న బిల్స్‌కి డబ్బు కట్టెయ్యి" బాల్ పాయింట్ పెన్‌తో చీర అంచుమీద ఒక మూలగా ధరవేస్తూ చెప్పాడు రాధాపతిరావు- రాధాసిల్క్ పాలెస్ ప్రొప్రయిటరు.

"చిత్తం" కిందవున్న పార్శిల్‌లోంచి ఒక్కొక్క చీరే తీసి యజమానికి అందిస్తూ అన్నాడు పరబ్రహ్మశాస్త్రి.

"అహమ్మదాబాద్ మిల్సు నుంచి ఇన్వాయిస్ ఏమైనా వచ్చిందా?"

"చిత్తం- రాలేదండి."

"బ్యాంక్‌కి ఎల్. ఆర్.లు (లారీ రశీదులు) వచ్చాయేమో కనుక్కో."

"అలాగేనండి" అని గొంతు సవరించుకున్నాడు పరబ్రహ్మశాస్త్రి "తమతో ఓ చిన్న విషయం మనవి చేసుకుందామని.." అంటూ నీళ్ళు నమిలాడు.

"బిన్నీ కంపెనీ నుంచి కొత్తగా వచ్చిన ప్రైస్ లిస్టు తీసుకురా" అన్నాడు తలెత్తకుండా రాధాపతిరావు.

ఆత్రుతని కప్పిపుచ్చుకుంటూ వెళ్ళి ప్రైస్‌లిస్టు తెచ్చి యిచ్చాడు.

కొద్దిసేపు తిరగేసి, కుర్చీలో వెనక్కి జారగిలబడి పరబ్రహ్మ శాస్త్రికేసి చూసి అన్నాడు "చెప్పండి."

పరబ్రహ్మశాస్త్రి ఇబ్బందిగా కదిలాడు. యజమాని అలా గౌరవ వచనంలో సంబోధించాడంటే విషయం అర్థం చేసుకున్నాడని తాత్పర్యం. సిబ్బంది అటువంటి విషయాలు అడగవచ్చినప్పుడు అలాగే పిలుస్తాడు రాధాపతిరావు. దాంతో వాళ్ళకి నోట్లోంచి మాట పెగిలి రాదు.

"మరేం లేదండి" కండువాతో నుదురుపై అద్దుకుంటూ అన్నాడు పరబ్రహ్మశాస్త్రి. "నిన్న మా అమ్మాయికి సంబంధం ఖాయం చేసుకున్నాము. నా తాహతుకి మించినదే అనుకోండి. కాని వాళ్ళు కట్నకానుక లేవీ అడగలేదు. అమ్మాయిని చూసి సంతృప్తిపడ్డారు. కాని పెళ్ళి మాత్రం వెంటనే చేసెయ్యాలని చెప్పారు! వచ్చే ఏడు వాళ్ళ అబ్బాయికి సెలవు దొరకదుట. ఇంక నాలుగు రోజుల్లో ఆఖరి లగ్నం ఉంది. ఆ ముహూర్తానికి తూగగలిగితేనే అమ్మాయిని చేసుకుంటామని చెప్పారు. దాంతో అవ్యవధిగా అదే ముహూర్తం నిర్ణయించుకోవాల్సి వచ్చింది." అని ఊపిరి తీసుకోవటానికి ఆగాడు. గుండు సూదులున్న పాకెట్ తీసి ఒక్కొక్కటీ పిన్ కుషన్‌లో గుచ్చుతూ పరబ్రహ్మశాస్త్రి చెప్పేది వింటున్నాడు రాధాపతిరావు.

"తమరు ఒక్క వెయ్యి రూపాయలు ఇప్పించారంటే అమ్మాయి వివాహం చేసుకోగలుగుతాను. నెలనెలా కొంత చొప్పున జీతంలో మినహాయించి తీర్చివేస్తాను."

ఇంతలో క్రిందనుంచి ఒక గుమాస్తా వచ్చి ఎవరో వచ్చి కలుసుకోవాలని



సంక్రాంతి రంగవల్లి

చిత్రం : జి. పార్వతి, వాల్తేర్

అడుగుతున్నారని విజిటింగ్ కార్డు ఇచ్చాడు. బొంబాయిలోని ఏదో బట్టల మిల్లునుంచి వచ్చిన రిప్రజెంటేటివ్ ఇచ్చిన కార్డ్ అది. పరబ్రహ్మశాస్త్రి అక్కడితో తన విషయం ఆగిపోతుందేమోనని భయపడ్డాడు. కాని రాధాపతిరావు గుమాస్తాతో "అతన్ని కొద్ది సేపు వుండమని చెప్పు" అన్నాడు. సరే నని వెళ్ళిపోతున్న గుమాస్తాని పిలిచి "స్టాఫ్ ఖాతాల పుస్తకం తీసుకురా" అన్నాడు. ఆ గుమాస్తా పరబ్రహ్మశాస్త్రి కేసి అదోలా చూసి వెళ్ళి పుస్తకం తెచ్చి ఇచ్చి కిందికి వెళ్ళిపోయాడు. ఇంతసేపూ పరబ్రహ్మశాస్త్రి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

రాధాపతిరావు స్టాఫ్ ఖాతాల పుస్తకం. తెరిచి పరబ్రహ్మశాస్త్రి పేరున్న ఫోలియో తీసి చూశాడు. చూసి ఫాన్ గాలికి పేజీలు తిరిగిపోకుండా పైన పేపరు వెయిట్ వుంచి అన్నాడు, "చూడండి శాస్త్రిగారూ నా దగ్గర సేల్స్‌మెన్‌గాని, గుమాస్తాలుగాని పని చేస్తున్న వాళ్ళు దాదాపు ఎనభైమంది వున్నారు. కాని మీలాగా లాంగ్ స్టాండింగ్‌గా చేస్తున్నవాళ్ళు పదిమంది మాత్రం వున్నారు. ఇన్ని సంవత్సరాలుగా మిగిలిన తొమ్మిదిమంది వాళ్ళ సంపాదనలో పదో పరకో మిగుల్చుకుని నా దగ్గిరే దాచుకుంటున్నారు. మీరూ మిగిల్చారు – ఇప్పటికి రెండువేల రూపాయల అప్పుని. ఇప్పటికే జీతంలో మూడోవంతు బాకీ కింద జమకడుతున్నారు. మళ్ళీ వెయ్యి రూపాయలిచ్చి జీతంలో పట్టుకోవటం మొదలెడితే మీ నోట్లో దోసెడు మన్ను తాల్చికొట్టినట్టే. నాకా పాపం కట్టబెట్టవద్దు" అని పుస్తకం టప్పున మూసివేశాడు.

పరబ్రహ్మశాస్త్రి తలమీద పిడుగు పడ్డట్టయింది. "అలా అనకండి బాబూ, నాకున్నదల్లా ఒక్కతే కూతురు. దానికి పెళ్ళి చేసి పంపిస్తే మాకు ఏ చింతా వుండదు. తరువాత మే మిద్దరం తిన్నా, పస్తులున్నా మీ బాకీ తీర్చివేస్తాను. ఈ సంబంధం పోగొట్టుకున్నానంటే నాలాంటి దురదృష్టవంతుడు ప్రపంచంలో వుండడు." పరబ్రహ్మశాస్త్రి కంఠం పూడుకుపోయింది. ఇన్నేళ్ళనుంచి మిమ్మల్నే నమ్ముకుని బ్రతుకుతున్నాము. మా సీత తల్లికి తండ్రి నేనుకాదు. మీరే అనుకోండిబాబూ దయవుంచండి" అంటూ చేతులు జోడించి నిలబడ్డాడు. ఆయన కళ్ళల్లో నీటిపొర కదిలింది.

"భలేవాడివోయ్ శాస్త్రీ!" ఆవలించి చిటికెలు వేస్తూ, చేతులు పైకెత్తి కలిపి ఒళ్ళు విరుచుకుంటూ అన్నాడు రాధాపతిరావు. "నన్ను నమ్ముకుని బ్రతుకుతున్నామని అన్నావు. అంతవరకూ బాగానేఉంది. కాని నన్ను నమ్ముకుని పిల్లల్ని కంటున్నాం, పెళ్ళిళ్ళు చేసుకుంటాం అంటే ఎక్కడ కుదురుతుంది? నువ్వింక వెళ్ళి, బొంబాయినుంచి వచ్చిన రిప్రజెంటేటివ్‌ను పైకి పంపించు."

"దయవుంచి మరొక్కసారి ఆలోచించండి బాబూ" దీనంగా అడిగాడు పరబ్రహ్మశాస్త్రి. "నా జీతంలోంచి బాకీమినహాయించటానికి వీలుపడకపోతే నేనే నెమ్మదిమీద అంతా ఒకేసారి తీర్చేస్తాను. కాస్త కనికరించండి."

"ఇంకా నయం అసలే- డబ్బు రొటేషన్ లేక నానా గడ్డి కరుస్తున్నాను. పైగా ఇదొకటా? చాల్లే. అన్నీ తెలిసినవాడివి నువ్వే ఇలాగంటే? వెళ్ళు వెళ్ళు."

పరబ్రహ్మశాస్త్రికి అన్నీ తెలుసు. ప్రతి నెలా బాంక్‌లో సేఫ్ డిపాజిట్ లాకర్లలో రొటేషన్ నిమిత్తం లేకుండా డబ్బు జేరుతున్న సంగతి తెలుసు, బిజినెస్ కోసమని చెప్పి బాంక్‌లో బంగారు నగలు తాకట్టుపెట్టి, తీసుకున్న డబ్బుని ఎక్కువ వడ్డీలకి యివ్వటం తెలుసు. ఇన్‌కంటాక్స్ ఇనస్పెక్టర్లని మచ్చికచేసి వేలకి వేలు టాక్స్ ఎగవేసిన సంగతి తెలుసు. ఆర్జించిన నల్ల ధనంతో ఒక తెలుగు సినిమాని జిల్లావారీ డిస్ట్రిబ్యూషన్‌కి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలుసు. కాని ఆ సమయంలో పరబ్రహ్మశాస్త్రికి అవేమీ గుర్తుకి రాలేదు.

"అదికాదు బాబూ మీరేఅలాగంటే...."

"శాస్త్రీ!" రాధాపతిరావుచేతిలోంచి పిన్ కుషన్ టేబుల్ మీద వేగంగా దొర్లుకుంటూ వచ్చి పరబ్రహ్మశాస్త్రి కాళ్ళదగ్గర పడింది. నెమ్మదిగావంగి బల్లక్రింద పడిన పిన్

ఇప్పుడు గుండెలు బాదుకుని లబో దిబో మని తల మొత్తుకుంటున్నారు. నేరక పోయి భజనకి వెళ్ళమన్నామే అని నెత్తీ నోరూ కొట్టుకుంటున్నారు. వెయ్యి చెప్పు లక్ష చెప్పు భజన కెళ్ళి భ్రష్టు పనులు చేస్తుందని ఎవరన్నా కల్లోనన్నా అనుకో గలరా? మనస్సుకి శాంతిగా ఉంటుందీ, లేనిపోని ఆలోచనలతో, ఊహలతో బెంగ పెట్టుకుని మనిషి నీళ్ళు కారిపో కుండా ఏదో ఆ బాబా ఆసరా, ఆ దేవుడి ఆసరా అని అందులో పడిపోతే మంచిదీ అనుకున్నారే కాని విపరీతంగా ఇలా కథ తిరుగుతుందని ఎలా అనుకోగలరూ?? దాని బుద్ధి భ్రష్టు అయ్యేది అయితే భజనేం చేసిందీ? ఈ భ్రష్టుడు కాకపోతే మరోడు దొరికి ఉండేవాడు। చెడిపోయింది। ఇంక దాన్ని దారికి తీసుకు రావడం దాన్ని పుట్టించిన బ్రహ్మతరంకూడా కాదు।

పెళ్ళి కాకుండా అలా మోడులా ఉండిపోతే అందరికీ దుఃఖమే। ఓ కొమ్మని పట్టుకుని బతుకు అల్లుకుపోవడమే కావాలి। ఎవరు కాదంటారు? ఆ ఆసరా ఇవ్వలేదనీ, ఇవ్వలేకపోయేరనీ దుఃఖపడుతూనే ఉన్నారు। దాని నుదుటిని రాసిపెట్టిందే ఎంత దుఃఖపడితే మాత్రం ఏం లాభం అని గుండె రాయి చేసుకున్నారు।

“పోనీ అమ్మా ఎవణ్ణో ఒకణ్ణి పట్టుకుంది. మంచి మాటే!” అని అనుకోడానికి వీలా?? ఆ పట్టుకున్నవాడు భ్రష్టుడాయె। పట్టుకోక పట్టుకోక పెళ్ళాం,పిల్లలూ ఉన్న వాణ్ణా పట్టుకోవడం? పిల్లలన్నా ఒకళ్ళొ యిద్దరా? నత్తాఁ నావాఁ ఎనమండుగురు పిల్లలు.

ఇంత గ్రంథం జరిగినా ఇదిగో ఇప్పుడు కదా తెలుస్తే। ఎవరికీ ఎప్పుడూ దానిమీద అనుమానమన్నా ఉంటేనా? ఆన పెట్టడానికీ హద్దులు గియ్యడానికీ!! దాని పనేమిటో అదేమిటో అదో మాలోకం మనిషిలా ఉండేదాయిరి। ఏం తెలుస్తుందీ? ఒక్క యింట్లోనేనా, దాని ఆఫీసువాళ్ళూ ఆ మాటే అంటారాయిరి! అంత మంది మొగాళ్ళ మధ్యకి రోజూ వెళ్తోంది. పొద్దున పదిగంటలనుంచి ఐదుగంటల వరకూ ఆ ఆఫీసులో టైపు కొడుతూ వాళ్ళ మధ్యే ఉంటుందా? పోనీ అందులో ఉన్న వాణ్ణి ఎవణ్ణైనా బాగుండిపోయేది। పెళ్ళికాని కుర్రాళ్ళు ఉండనే ఉన్నారు। నిజమేఅనుకో ఆ కుర్రాళ్ళు దీనికన్నా చిన్న వాళ్ళే అయ్యుంటారు. అయినా ఓ చిన్నవాణ్ణి కట్టుకున్నా తీరిపోయేది। అంతేకానీ పట్టుకు పట్టుకు పెళ్ళాం, పిల్లలవాణ్ణాపట్టుకోవడం?

అయ్యోరామా। మన జాతి కాకపోయినా బుర్ర బద్దలు కొట్టుకునే వారుకారు। చెప్పొద్దూ, అందరిలాగే ముందు లబో దిబోమన్నా తర్వాత సద్దుకుపోయేవారు। అయినా ఈ రోజుల్లో జాతి గీతి ఎక్కడా?। నానా రకాలు। ఎలాగా అన్నీ కలుస్తూనే ఉన్నాయి। చూడు ఏం రాతో। పట్టుకు పట్టుకు పెళ్ళాం పిల్లలవాణ్ణా పట్టుకోవడం!!

వెర్రిమొద్దు కాని ఏం సుఖపడదామనీ. ఏం బావుకుందామనీ వాడి వల్లో పడ్డాదీ। వాడు తెచ్చే రాళ్ళు వాడికి వాడి పెళ్ళాం పిల్లలకే చాలవు। ఇది వాడికి పెట్టాలి కాని వాడు దీనికి పెట్టడం అన్నది సున్నానే!! వాడున్నాడే వాడు దేవాంతకుడు। ఇది వాణ్ణి పట్టిందా? కాదు, కాదు వాడూ దీన్ని పట్టేడు। వాడి చూపుల్లో చిక్కుకుపోయింది। నిజం చెప్పొద్దూ,వాడుఉండడమూ, అలాగే ఉంటాడు। ఎనమండుగురు పిల్లల తండ్రిలా ఎక్కడన్నా కనపడతాడా? అబ్బే। పూల రంగడిలా ఉంటాడు। వయస్సు పైబడ్డా ఎక్కడా మొహంలో ముదరతనమే కనిపించదాయిరి। సూదిముక్కు, తళ తళ మని మెరిసే కళ్ళు – గీసిన గీతలా కలిసిపోయి ఎర్రటి పెదాలు రెండూ పరుచుకుని ఉంటాయి – నవ్వితే ఆ పెదాల మధ్య మెరుస్తూ చక్కటి తెల్లటి పలువరుసా। అందగాడు మరి। చక్కటివాడు మరి। నన్ను చూడు – ఇంకోసారి నా వేపుచూడు అన్నట్టు ఉంటాడాయిరి। దానికితోడు ఆ పాటో! ఎంత కమ్మగా పాడతాడనీ? ఎంతటి భక్తిలేని నాస్తికుడయినా పాట వింటూ తన్మయత్వంలో ఊగిసలాడిపోవల్సిందే? అదిగో ఆ పాటే కొంప ముంచింది। దీనిదీ తియ్యటి గొంతుకా? తేనె లొలికేటట్టు పాడుతుంది. ఇది భజన కెళ్ళడం మొదలెట్టిన దగ్గర్నుంచి భజన మరీ రక్తికట్టేది. వాడు అప్పుడూ అప్పుడూ మధ్యమధ్యలో ఎగనామం పెట్టేవాడా-అలాంటిదిఇదిభజనకి వెళ్ళడం మొదలెట్టిన దగ్గర్నుంచీ అందరికన్నా ముందరే వచ్చి హాజరు। ఈ బొంగురు గొంతుకా, ఆ కీచు గొంతుకా– అటో అపస్వరం–ఇటో అపస్వరం– భాఁయ్యి భాఁయ్యిమని హార్మనితో గట్టిగా పెంకులు ఎగిరిపోతూ అరుస్తూ చేసే భజన రూపమే మారిపోయింది. మొగాళ్ళ గొంతుకల్లో వాడిదీ–ఆడాళ్ళ గొంతుకల్లో దీనిదీ అంచక్కా శ్రావ్యంగా చెవికింపుగా వినిపిస్తూ ఉంటే బొంగురుగొంతు కలవాళ్ళూ, కీచుగొంతు కలవాళ్ళూ, అపస్వరాల వాళ్ళూ గొంతుతగ్గించి, మందితో కలిసి నెమ్మదిగా భజన ముక్కలు అందం నేర్చుకున్నారు. భక్తిలేనివాళ్ళు కూడా పరవశించేటట్టు వీళ్ళు భజన చేస్తూ వుంటే భజన కొచ్చే వాళ్ళూ సావిడి పట్టకుండానిండిపోయేవారు. అంతమందికీ భక్తి కలిగించే ఆ కమ్మటి గొంతుకలిద్దరికీ భక్తీలేదు,పాడూ లేదు. అంతా వేషమే। కపటమే। అభినయమే। ఎవడికబ్బా ఇలాంటి సంగతని తెలిసేడుస్తుంది!!

అన్నం అంతా చిమిడిపోయింది. అన్నగారికీ తెలిసింది. దాంతో సున్నం ఉడికినట్టు కుతకుతా ఉడికి పోయేడు. దానిమీద ఎగిరేడు. ఎగిరేడంటే ఎగరడూ? అది చేస్తున్నపని అప్రాచ్యపు పనాయిరి। దారి తప్పిందాయిరి। చెడా మడా తిట్టి దార్లో పెట్టాల్సినవాడూ, పెద్దవాడూ ఇంటి బాధ్యతలు నెత్తిమీద ఉన్నవాడూనూ। పరువూ ప్రతిష్ఠా కావలిసినవాడూ,ఉన్నవాడూనూ!! ఊరుకుంటాడా?? ఎలా ఊరుకుంటాడు? చూస్తూ చూస్తూ చెల్లెలు గోతిలో పడ్తూ ఉంటే ఊరుకోవడం ఎలాగ? దాని బాగోగులు మంచి చెడ్డలు చూడ్డూ ??

“నువ్వు చేస్తున్నది తప్పే। కాని పనే” అని నయాన్ని చెప్పి చూసేడు. ఉహూఁ దానికి చీమ కుట్టినట్టైనా అనిపించలేదు.

“నువ్వింత జడ్డిదానివేమే। కళ్ళు మూసుకుపోయాయేమే? ఇది ప్రేమా వల్లకాడూ కాదే। వాడు నీ డబ్బు కోసమే నిన్ను పట్టాడే!! అని వాడి అసలు రంగు బైటపెట్టేడు.

అదిగో-దాంతో అంతాబైటికి వచ్చింది. నిప్పుకొండలో నిప్పు రగులుకుని రగులుకుని ఉందేమో లోపలఉన్న లావా వేడి సెగలతో, పొగలతో పైకి బుస్సు బుస్సుమంటూ పొంగుకుంటూ వచ్చింది! అది ఓ నిప్పు కొండనీ; నుసి కప్పుకుని ఉందనీ ఆ అన్నగారికీ తెలీదు.

*ఆడదానికి, మగాడికీ ఏ వయసు ముచ్చట్లు ఆ వయసులో తీరాలి. తీరకపోతే అందులో ఆడపిల్ల దాని దారి అది వెతుక్కున్నా అది నిప్పుల కుంపటే—*